“మీ సంపదలతో, మీ ఆత్మలతో (అంటే మీ ప్రాణాలు పణంగా పెట్టి), మరియు మీ నాలుకలతో బహుదైవారాధకులతో పోరాడండి.”

అనస్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖనం : “ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా
పలికినారు: “మీ సంపదలతో, మీ ఆత్మలతో (అంటే మీ ప్రాణాలు పణంగా పెట్టి), మరియు మీ
నాలుకలతో బహుదైవారాధకులతో పోరాడండి.” [ప్రామాణికమైన హదీథు] [అబూ దావూద్, అన్నసాయీ మరియు అహ్మద్ నమోదు చేసినారు:]

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం: అల్లాహ్ యొక్క వాక్కు సర్వోన్నతమైనదిగా ఉండేలా సత్యతిరస్కారులకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి పద్ధతిలో వారిని ఎదుర్కోవడానికి ప్రయత్నించాలని ఆదేశించారు, వాటిలో: మొదటిది: అవిశ్వాసులతో పోరాడుట కొరకు యోధులకు ఆయుధాలను సమకూర్చుట కొరకు, మరియు సైనికులపై ఖర్చు చేయుట కొరకు మన సంపదను ఖర్చు చేయాలి. రెండవది: సత్యతిరస్కారులను ఎదిరించడానికి, యుద్ధములో వారిని అధిగమించడానికి స్వయంగా నడుం బిగించి ముందుకు కదలాలి. మూడవది: వారిని మౌఖిక మార్గాల ద్వారా ఇస్లాం వైపు ఆహ్వానించడం, వారికి వ్యతిరేకంగా సత్యాన్ని స్థాపించడం, వారి వాదనలను ఖండించడం మరియు వారి వాదనలను తిరస్కరించడం.

http://www.sunnah.global/hadeeth/te/show/64597